RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 281 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ శనివారం15 జూన్ 2024

# ఏపీ మంత్రులకు శాఖలు కేటాయింపు.!



## డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్

- బాబు నాయకత్వంలో 24 మంది మంత్రులతో క్యాబినెట్
- సుదీర్ఘ కసరత్తుల అనంతరం మంత్రులకు శాఖల కేటాయింపు
- హెూంశాఖ మంత్రిగా వంగలపూడి అనిత

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 14: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మంత్రులకు శాఖలు కేటాయించారు సీఎం చంద్రబాబు నాయుడు. ఈనెల 12న చంద్రబాబు నాయుడుతోపాటు 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. అయితే రెండు రోజులు అయినప్పటికీ ఇప్పటి వరకు శాఖలు మాత్రం కేటాయించలేదు. ఖచ్చితంగా నేడు శాఖల కేటాయింపు ఉంటుందని అంతా భావించారు. అందరూ భావించినట్లుగానే చంద్రబాబు నాయుడు మంత్రులకు శాఖలు కేటాయించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. పవన్ కల్యాణ్‌ను డిప్యూటీ సీఎంగా ప్రకటించారు. పవన్ కల్యాణ్‌కు కీలకమైన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి. అటవీ పర్యావరణం శాఖలను కేటాయించారు. ఇకపోతే వంగలపూడి అనితకు హెూంశాఖ కేటాయించారు. ఇదిలా ఉంటే నారా లోకేశ్‌కు ఐటి మానవ వనరుల శాఖ, విద్యాశాఖ కేటాయించారు.

మిగతా 2లో

# ఏపీ టీడీపీ అధ్యక్షుడు గా పల్లా నియామకం.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 14: ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావును నియమించారు. ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. టీడీపీ అధ్యక్షుడిగా తనను ప్రకటించడంతో నేడు పల్లా శ్రీనివాసరావు చంద్రబాబును కలిశారు. పల్లాకు చంద్రబాబు అభినందనలు తెలిపారు.

అయితే ఇటీవల జరిగిన ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌పై భారీ మెజార్టీతో పల్లా శ్రీనివాసరావు గెలుపొందారు. రాష్ట్రంలో అత్యధికంగా 95,235 ఓట్ల తేడాతో పల్లా గెలుపొందారు. ఈ నేపథ్యంలో బీసీ-యాదవ వర్గానికి చెందిన పల్లాను చంద్రబాబు ఎంపిక చేశారు. ఇప్పటి వరకు ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు వ్యవహరించిన విషయం తెలిసిందే. అచ్చెన్నాయుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు చేపట్టడంతో టీడీపీ అధ్యక్షునిగా వేరే వారిని నియమించాలని చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు పల్లా శ్రీనివాసరావును నియమించడంతో టీడీపీ కేడర్ అభినందనలు చెబుతున్నారు.

# టీటీడీ కొత్త ఈవోగా శ్యామల రావు నియామకం.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 14: (ఈవో) ను నియమిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఈవోగా ఉన్న ధర్మారెడ్డిపై వేటు వేసింది. గత ప్రభుత్వ హాయాంలో ధర్మారెడ్డి అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు రావడంతో ఆయన్ను తప్పించింది. తాజాగా టీటీడీ ఈవోగా ఐఏఎస్ అధికారి జే. శ్యామలరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. టీటీడీ ఈవోను మార్చుతూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జే శ్యామల రావు 1997కు చెందిన ఐఏఎస్ అధికారి. ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ప్రస్తుతం పని చేస్తున్నారు. ఈయన్ను దేవాదాయ శాఖలోని రెవెన్యూ విభాగానికి బదిలీ చేస్తూ.. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా నియమించింది. వెంటనే ఇప్పటివరకూ ఉన్న ఈవో ఏవీ ధర్మారెడ్డిని రిలీవ్ చేసింది.

# రాజ్యసభకు మెగాస్టార్.. మోడీ ప్లాన్ ఇదేనా.?



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 14:
ఏపీలో జనసేన పార్టీ అఖండ విజయాన్ని నమోదు చేసుకుంది. వందకు వందశాతం ఎమ్మెల్యేలను గెలిపించుకొని%ా% రికార్డు సృష్టించింది జనసేన పార్టీ. తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడంలో కూడా జనసేన పార్టీ కీలక పాత్ర పోషించింది. దీంతో ఏపీలో ఏర్పాటు అయిన కొత్త ప్రభుత్వంలో కూడా జనసేన అధినేతకు సహా%ా%. నాయకులకు కీలక మంత్రి పదవులే దక్కాయిముఖ్యంగా జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కు%ా% డిప్యూటీ సీఎం సహా పంచాయితీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ సహా మరో మూడు శాఖలు ఇచ్చారు. అయితే జనసేన పార్టీలో మొదటి నుంచి కీలకంగా ఉన్న%ా% పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబుకు కూడా.. ఆఫర్ వచ్చిందట. రాజ్యసభకు నాగబాబును పంపించేందుకు ఎన్డీఏ కూటమి నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే మొన్నటి వరకు టీటీడీ చైర్మన్ గా నాగబాబును నియామకం చేస్తారని వార్తలు వచ్చాయి.

కానీ నాగబాబు దానికి సుముఖత వ్యక్తం చేయలేదట. ఈ నేపథ్యంలో ఎన్డీఏ కూటమి తరఫున రాజ్యసభకు మెగా బ్రదర్ నాగబాబును పంపించాలని అనుకుంటున్నారట. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో%ా% దేశవ్యాప్తంగా మొత్తం ఎనిమిది రాజ్యసభ సభ్యులు లోక్సభ ఎంపీలుగా గెలిచారు. ఈ నేపథ్యంలో%ా% 8 మంది సభ్యులందరూ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయబోతున్నారు. ఇక అస్సాం నుంచి ఎన్డీఏ కు చెందిన%ా% కామాఖ్య ప్రసాద్ అలాగే సర్వానంద్ సోనీ వల్ ఇద్దరు కూడా రాజీనామా చేస్తారు. ఈ నేపథ్యంలో అక్కడ జనసేన నేత నాగబాబును రాజ్యసభకు పంపించాలని ఎన్డీఏ కూటమి నిర్ణయం తీసుకుందని సమాచారం అందుతోంది. జాతీయస్థాయిలో జనసేన పార్టీకి ప్రాధాన్యత కల్పించాలనే నేపథ్యంలో%ా% ప్రధాని నరేంద్ర మోడీ ఆదిశగా అడుగులు వేస్తున్నారట. నాగబాబు తో పాటు%ా% త్వరలోనే మెగాస్టార్ చిరంజీవి కూడా%ా% కేంద్రంలో కీలక పదవి వస్తుందని నిన్నటి నుంచి వార్తలు వస్తున్నాయి. మొత్తం పవన్ కళ్యాణ్ సోదరులందరికీ%ా% కీలక పదవులు ఇచ్చేందుకు మోడీ కూడా సిద్ధంగా ఉన్నారని సమాచారం.

# పింఛన్ పథకం పై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 14: ఏపీలో ప్రభుత్వం మారడంతో కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వైసీపీ హాయాంలోని వైఎస్సార్ ఆసరా ఫించన్ పథకం పేరును తాజాగా కూటమి సర్కార్ మార్చింది. వైఎస్సార్ ఫించన్ పథకం పేరును తొలగించి ఎన్టీఆర్ భరోసా స్కీమ్ గా పేరు మార్చుతూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రిగా గురువారం బాధ్యతలు చేపట్టిన వెంటనే సామాజిక ఫించన్ల సాయం పెంపుపై చంద్రబాబు సంతకం చేశారు. దీని ద్వారా వృద్ధులు, వితంతువులు, చేనేత, కల్లుగీత, మత్స్యకార, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు, ట్రాన్స్ జెండర్లకు 3 వేలు ఉన్న పెన్షన్ రూ.4 వేలకు పెరగనుంది. అటు, దివ్యాంగులకు మూడు వేల పెన్షన్ ను ఆరు వేలకు పెంచుతామని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. తాజాగా ఫించన్ల పెంపు నిర్ణయంతో వారికి ఇకపై పెన్షన్ ఆరు వేలు అందనుంది. పూర్తిస్థాయి దివ్యాంగుల పెన్షన్‌ను 5 వేల నుంచి 15వేలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడేవారికి ఐదు వేల నుంచి 10వేలు పెన్షన్ అందించనున్నారు.

# మళ్లీ మనమే అధికారంలోకి వస్తాం.!

## -మాజీ సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జూన్ 14:
వైసీపీ తరపు లోక్ సభ, రాజ్యసభ ఎంపీలతో ఆ పార్టీ అధినేత జగన్ సమావేశమయ్యారు. క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీలను ఉద్దేశించి జగన్ మాట్లాడారు. గడచిన ఐదేళ్లలో ఎప్పుడూ చేయలేని విధంగా మంచి పరిపాలన అందించామని గుర్తు చేశారు. మేనిఫెస్టోలో 99శాతం హామీలు అమలు చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడూ ఇలా ఎవ్వరూ చేయలేదన్న జగన్%ా% చాలా చిత్తశుద్ధితో పనిచేసి, మేనిఫెస్టోను అమలు చేశామని చెప్పారు. ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థలను దారుణంగా దెబ్బతీసిన కోవిడ్ లాంటి సంక్షోభాలు ఉన్నప్పటికీ, ఆ సవాళ్లను అధిగమించి ప్రజలకు మంచి చేశామని చెప్పుకొచ్చారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం తదితర రంగాల్లో ఎప్పుడూ చూడని సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. ప్రజల ఇంటివద్దకే పరిపాలనను తీసుకెళ్లామన్నారు. భవిష్యత్తు తరాలను ప్రపంచస్థాయిలో నిలబెట్టేందుకు ఇంగ్లిషు మీడియం, టోఫెల్, ఆరో తరగతి నుంచి డిజిటల్ టీవీలు, ఎనిమిదో తరగతి నుంచి ట్యాబులు అందించాం. ఐబీ సిలబస్‌ని కూడా తీసుకు వచ్చాం. ప్రఖ్యాత యూనివర్శిటీల కోర్సులను విద్యార్థులకు అందించాం. నాణ్యమైన విద్యాను శాశ్వతంగా అందించడం ద్వారా



పేదరికాన్ని నిర్మూలించేదిశగా ఐదేళ్లలో అడుగులు వేశాం. సోషల్ ఇంజినీరింగ్‌లో భాగంగా ఎప్పుడూ చూడవిధంగా వివిధ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అవకాశాలు కల్పించాం" అని జగన్ గుర్తు చేశారు. ఇన్ని గణనీయమైన మార్పులు తీసుకువచ్చినప్పటికీ ఎన్నికల ఫలితాలు ఇలా వచ్చాయంటే చాలా ఆశ్చర్యమేస్తోందని జగన్ కామెంట్స్ చేశారు. శకుని పాచికలు మాదిరిగా ఈ ఎన్నికలు ఫలితాలు వచ్చాయనిపిస్తోందన్న ఆయన%ా% ఏం జరిగిందో దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు.
"ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చింది. దీనికి అనుగుణంగా రాష్ట్రంలోకూడా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చినప్పుడు అసెంబ్లీ సాక్షిగా టీడీపీ మద్దతు పలికింది. అమెరికా, యూరప్ దేశాల్లో అనుసరిస్తున్న మంచి విధానాలన్నీ ఇందులో ఉన్నాయని సభ సాక్షిగా ప్రశంసలు కురిపించింది. కానీ సరిగ్గా ఎన్నికల సమయంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను ఒక భూతంలా చూపి%ా% టీడీపీ, కూటమి పార్టీలు విషప్రచారం చేశాయి. నిజంగా ఈ చట్టాన్ని తీసుకురావాలంటే.. అంత సులభమైన విషయం కాదు. వైయస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15 వేలమంది సర్వేయర్లను నియమించడం వల్లే సాధ్యపడే పరిస్థితులు వచ్చాయి. చరిత్రలో తొలిసారిగా భూ పత్రాలకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది" అని జగన్ చెప్పుకొచ్చారు.
టీడీపీ వాళ్లు మద్దతు పలికిన చట్టాన్ని ఇప్పుడు వాళ్లే తీసేస్తామంటున్నారని జగన్ అన్నారు. వారు చేస్తున్న రాజకీయాలు ఎలా ఉంటాయో దీనిబట్టే తెలుస్తుందన్నారు.
"వైయస్సార్సీపీని నమ్ముకుని కొన్ని కోట్ల కుటుంబాలు ఉన్నాయి. కొన్ని లక్షలమంది కార్యకర్తలు ఈ పార్టీపై ఆధారపడి ఉన్నారు. కొన్ని వేలమంది నాయకులు పార్టీలో ఉన్నారు. అనుకున్న లక్ష్యాల దిశగా పార్టీ ముందుకు కొనసాగాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికల్లో మనకు 40శాతం ఓట్లు వచ్చాయి. గడిచిన ఎన్నికలతో పోలిస్తే 10 శాతం ఓట్లు తగ్గాయి" అని జగన్ లెక్కలను వివరించే ప్రయత్నం చేశారు.

మిగతా 4లో

## నంద్యాల న్యాయవాదుల అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం





ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 14:
ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా నంద్యాల న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రావినూతల దుర్గాప్రసాద్, భూపాని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మూడవ అదనపు జిల్లా జడ్జి వాసు, స్పెషల్ మెజిస్ట్రేట్ యేసురత్నం, సీనియర్ సివిల్ జడ్జి రాధారాణి, సెకండ్ సీనియర్ సివిల్ జడ్జి రాధా రాణి, సెకండ్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ పాల్గొన్నారు.

విశిష్ట అతిథులుగా ఐఎంఏ నంద్యాల అధ్యక్షురాలు డాక్టర్ వసుధ, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల సీనియర్ న్యాయవాదులు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. జడ్జి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, మానవతా దృక్పథంతో రక్తదానం చేయాలని, ఈరోజు ముఖ్యంగా ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదానం చేస్తున్న న్యాయవాదులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు కోర్టు ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని తెలియజేశారు. విశిష్ట అతిథి నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డా.వసూద మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని తమ దగ్గరకు వచ్చే పేషెంట్స్ కి తమ బంధువులకు వాళ్లే ఇచ్చేలా అవగాహన కల్పిస్తున్నామని ఈరోజు రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన న్యాయవాదులందరికి ధన్యవాదాలు తెలియజేశారు రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ రెడ్ క్రాస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు జిల్లాలో అందిస్తున్నామని 1901 లో కార్ల్ లాండ్ స్టీనర్ అనే శాస్త్రవేత్త రక్తం యొక్క వర్గాలను పరిశోధన చేసి నిర్ధారించారు అతని యొక్క జన్మదినాన్ని ప్రపంచ రక్తదాతల దినోత్సవం గా జరుపుకుంటున్నారని తెలియజేశారు

ప్రపంచంలో మనం శాస్త్రీయపరంగా, సాంకేతిక పరంగా ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేకపోయాము కాబట్టి మనిషికి అవసరమైన రక్తం కేవలం మానవ శరీరంలోనే తయారవుతుందని కర్మాగారాలలో తయారు చేయలేమని కాబట్టి ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వలన వేరొక ప్రాణాలను కాపాడగలమని తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావినూతల దుర్గ ప్రసాద్ గారు మాట్లాడుతూ ప్రపంచ రక్త దాతలు దినోత్సవం సందర్భంగా రక్తదానం చేయడం కొరకు వచ్చిన న్యాయవాదులకు సహకరించిన రెడ్ క్రాస్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను మరియు సామాజిక సేవా కార్యక్రమాలను అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. సీనియర్ న్యాయవాది రామచంద్ర రావు మాట్లాడుతూ.. ఒకరు రక్తదానం చేయడం ద్వారా ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని కాబట్టి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని తెలియజేశారు.
రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్ కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాషలు మాట్లాడుతూ మాట్లాడుతూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నంద్యాల అడ్వకేట్ బార్ అసోసియేషన్ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ రోజు ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 25 మంది న్యాయవాదులు రక్తదానం చేశారు
కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషా, రెడ్ క్రాస్ కర్నూల్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి మరియు రావినూతల దుర్గాప్రసాద్ ప్రెసిడెంట్, పిడి బాబు వైస్ ప్రెసిడెంట్, భూపని వెంకటేశ్వర్లు జనరల్ సెక్రెటరీ ,భూమా వెంకట్ రెడ్డి స్పోర్ట్స్ సెక్రటరీ, జీవన్ రాజు లైబ్రరీ సెక్రటరీ రామచందర్రావు సీనియర్ అడ్వకేట్, జీవీఎన్ సురేష్ అడ్డగాల్ల వెంకటేశ్వర్లు , కే .గౌరీ శంకర్ ఎస్ ఓబుల్ రెడ్డి పెద్ద స్వామి ఎస్ ఎన్ రాజేశ్వర్ రెడ్డి మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# పర్సా సత్యనారాయణ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 14:
నంద్యాల పట్టణంలోని సిఐటియు ఎ.పి.ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన సుదీర్ఘకాలం పనిచేసే సీఐటీయూ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడిన మహోన్నత వ్యక్తి పర్స సత్యనారాయణ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రపంచ రక్త దాన దినోత్సవం పురస్కరించుకొని సిఐటియు కార్యాలయం నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం అధ్యక్షత వహించగా డీఎంహెచ్వో డాక్టర్ వెంకట రమణ, ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ లింగేశ్వర్ రెడ్డి,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, కోశాధికారి వెంకట లింగం, జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్, జిల్లా కోశాధికారి తిరుపతయ్య, సిఐటియు పట్టణ నాయకులు జైలాన్ , రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పర్ల దస్తగిరి,ఉపాధ్యక్షుడు మారుతి కుమార్, సభ్యులు ఉస్మాన్ బాషా, వీరితో పాటు మరి కొంతమంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ పర్స సత్యనారాయణ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసే అనేక రంగాలను సంఘాలను నిర్మించి సిఐటియు అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మిక వర్గ నాయకత్వన ప్రభుత్వం ఏర్పాటై కార్మికులకు ఎలాంటి కష్టాలు లేకుండా కార్మికులందరికీ కూడు, గూడు, విద్య, వైద్యం అన్ని సమపాళ్లలో అందేలాగున చూడడం కోసం నిరంతరం కష్టపడి పని చేశారని, ప్రజల ఇబ్బందులను ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుంటే ఉద్యమాలను ఉధృతం చేసి ప్రభుత్వాల మెడలు ఉంచి కార్మికుల పక్షాన, ప్రజల పక్షాన నిలబడినారని ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆయన కలలుగన్న కార్మిక రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే పర్సా సత్యనారాయణ కి నిజమైన నివాళులు అర్పించినవారం అవుతామని , పర్సా సత్యనారాయణ గారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చేసిన సేవలను మరింత తెలుసుకొని కార్మికుల ఉద్యోగుల ప్రజల సమస్యల పైన పోరాటాలే కాకుండా రక్తం లేక చనిపోయే వారిని దృష్టిలో పెట్టుకుని వారిని కాపాడుకునేందుకు ప్రాణదాతలుగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అంతేకాకుండా విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలబడేందుకు కృషి చేసినప్పుడే నిజమైన నివాళులర్పించిన వారం అవుతామని అన్నారు. ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడిచేలా కృషి చేయాలని అన్నారు.

## మంత్రులు.. శాఖల వివరాలు

**సీఎం చంద్రబాబు** - సాధారణ పరిపాలన, లా అండ్ ఆర్డర్

**పవన్ కల్యాణ్-** పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా

**నారా లోకేశ్-** మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ (రియల్ టైమ్ గవర్నెన్స్)

**వంగలపూడి అనిత-** హోం శాఖ, విపత్తు నిర్వహణ

**అచ్చెన్నాయుడు-** వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక శాఖ, డెయిరీ, మత్స్యశాఖ

**కొల్లు రవీంద్ర-** ఎక్సైజ్, గనులు, జియాలజీ

**నాదెండ్ల మనోహర్-** ఆహార, పౌర సరఫరాలు

**పొంగూరు నారాయణ-** పురపాలక శాఖ, పట్టణాభివృద్ధి

**సత్యకుమార్ యాదవ్-** వైద్య ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ

**నిమ్మల రామానాయుడు-** జల వనరుల అభివృద్ధి శాఖ

**ఆనం రామనారాయణరెడ్డి-** దేవాదాయ శాఖ

**మహ్మద్ ఫరూఖ్-** న్యాయ శాఖ, మైనారిటీ సంక్షేమం

**పయ్యావుల కేశవ్-** ఆర్థిక శాఖ, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలు

**అనగాని సత్యప్రసాద్-** రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపులు

**కొలుసు పార్థసారథి-** గృహ నిర్మాణం, సమాచారం, ప్రజా సంబంధాల శాఖ

**డోలా బాల వీరాంజనేయ స్వామి-** సాంఘిక సంక్షేమం, దివ్యాంగులు మరియు వృద్ధుల సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాల శాఖ

**గొట్టిపాటి రవికుమార్-** విద్యుత్ శాఖ

**కందుల దుర్గేశ్-** టూరిజం, సాంస్కృతిక శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ

**గుమ్మిడి సంధ్యారాణి-** మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం

**బీసీ జనార్దన్ రెడ్డి-** రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు

**టీజీ భరత్-** పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్

**ఎస్.సవిత-** బీసీ సంక్షేమం, ఆర్థికంగా బలహీనవర్గాల సంక్షేమం, చేనేత, టెక్స్‌టైల్స్

**వాసంశెట్టి సుభాష్-** కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు, ఆరోగ్య బీమా సేవలు

**కొండపల్లి శ్రీనివాస్-** సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్నారై సాధికారత మరియు సంబంధాలు

**మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి-** రవాణా, క్రీడలు, యువజన సర్వీసులు

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం పట్ల సిపిఐ హర్షం




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 14:
రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన నూతన ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించడం,వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు పెంపుదల చేయడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్. హర్షం వ్యక్తం చేశారు. నంద్యాల పట్టణంలో జరిగిన విలేకరులసమావేశంలో పై నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రోజే ఐదు ముఖ్యమైన అంశాల పైన సంతకాలు చేయడం శుభ పరిణామం అని రాబోవు రోజులలో కూడా ఇచ్చిన వాగ్దానాలను ప్రతి ఒక్కటి అమలు చేయాలని అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వం లో జరిగిన భూ ఆక్రమణలను ల్యాండ్ సాండ్ మైనింగ్ అక్రమార్కులపై కేసులు నమోదు చేయించాలని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ చికిత్సకు మంచి ఫలితాలు

## : డాక్టర్ మాధవ్.

**-ఆధునిక విధానాలతో తుంటికీలు మార్పిడి శస్త్ర చికిత్సలకు మంచి ఫలితాలు- డాక్టర్ ఉదయ కృష్ణ.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 14: నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో, హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి సహకారంతో, నంద్యాల పట్టణంలోని ఒక హొటల్ సమావేశ ప్రాంగణంలో వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ నిర్వహణలో జరిగిన సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించగా, డాక్టర్ ఉదయ్ కృష్ణ మైనేని "తుంటికీలు మార్పిడి శస్త్ర చికిత్స ఆధునిక విధానాలు" అన్న అంశంపై, డాక్టర్ మాధవ్ దంతాల "బ్లడ్ క్యాన్సర్ ఆధునిక చికిత్సలు" అన్న అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్య విద్యా సదస్సుల నిర్వహణ ద్వారా వైద్యులకు వైద్యంలో నిరంతరం ప్రపంచంలో వస్తున్న ఆధునిక విధానాల గురించి తెలియజేయడం జరుగుతుందని తద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. యశోద ఆసుపత్రి క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ మాధవ్ దంతాల మాట్లాడుతూ ప్రాథమిక దశలో గుర్తించిన క్యాన్సర్లకు చక్కటి సత్ఫలితాలు ఉంటాయని అందువలన క్యాన్సర్ కు సంబంధించిన అవగాహన ప్రజలలో పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. డాక్టర్ ఉదయ కృష్ణ మైనేని మాట్లాడుతూ.. అత్యంత క్లిష్టమైన తుంటికీలు సమస్యలతో బాధపడేవారికి పూర్తి తుంటికీలు మార్పిడి నూతన విధానాల ద్వారా విజయవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ సహదేవుడు,నంద్యాల ఐఎంఏ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి

# పూరి గుడిసె దగ్ధం




**-తప్పిన పెను ప్రమాదం .**

**-ఒక్కసారిగా ఉలిక్కి పడ్డ కాలనీ వాసులు.**

ఆంధ్ర ప్రగతి మహానంది, జూన్ 14:
ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పెలి పూరి గుడిసె దగ్ధమైన ఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పాల .ఆదిలక్షమ్మ కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. తన నివాసముంటున్న పూరి గుడిసెలో నిద్ర పోయారు.తెల్లవారుజామున పూరిగుడిసెలో తల్లి ఆదిలక్ష్మమ్మ, ఆమె కుమారుడు నరసింహుడు, ఇంట్లో నిద్రిస్తుండగా, ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వెంటనే బయటకు వచ్చారు.గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగాయి.స్థానికులు మంటలార్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో, వెంటనే నంద్యాల అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి మంటలను ఆర్పారు. అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.ఈ ప్రమాదంలో గుడిసెలో ఉన్న సుమారు 40 వేల నగదు, బంగారు కమ్మలు, మాటీలు,బట్టలు, బియ్యం, పూర్తిగా దద్దమై, సుమారు లక్ష రూపాయలు పైనే నష్టం వాటిల్లిందని, బాధితురాలు ఆదిలక్ష్మమ్మ వాపోయింది. తమని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## అగ్ని ప్రమాద బాధితురాలికి . ఎంపీపీ పరామర్శ




ఆంధ్ర ప్రగతి మహానంది, జూన్ 14:మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి పూరి గుడిసె దగ్ధమై నష్టపోయిన బాధితురాలిని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని శుక్రవారం పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కాలిపోయిన ఇళ్లును పరిశీలించారు. ఈ సందర్భంగా తన వంతు సాయంగా ఐదువేల రూపాయలు బాధితురాలుకు అందజేశారు. అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన బాధితురాలుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, పక్క గృహం నిర్మించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఆమె వెంట, తాహసిల్దార్ రామచంద్రుడు, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఈవో ఆర్ డి శివ నాగజ్యోతి, విఆర్ఓ వెంకటరామాడు, పంచాయతీ కార్యదర్శి ఇర్ఫాన్, సచివాల సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిల్ యాక్ట్ నుండి ప్రజలకు విముక్తి కలిగించిన సీఎం చంద్రబాబు

**-ఆళ్లగడ్డ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు రమణయ్య.**
**-ల్యాండ్ టైటిల్ రద్దు పై కృతజ్ఞతల తెలిపిన ఆళ్లగడ్డ న్యాయవాదులు.**

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూన్ 14:
ఏపీ ల్యాండ్ టైటిలింగ్ రద్దు ఫైల్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండవ సంతకం చేసిన విషయాన్ని ఆళ్లగడ్డ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు.
శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణంలో ఆళ్లగడ్డ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు రమణయ్య, ఉపాధ్యక్షులు మురళీధర్ ప్రధాన కార్యదర్శి శివప్రసాదుల ఆధ్వర్యంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు పట్ల ఆళ్లగడ్డలో న్యాయవాదులు హర్ష వ్యక్తం చేసి స్వీట్లు పంచుకొని న్యాయవాదులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో గత కొన్ని నెలల నుండి నిరంతరాయంగా జగన్ ప్రభుత్వం పై న్యాయవాదులు పెద్ద ఉద్యమం ఆందోళనలను శాంతియుతంగా




నిర్వహించారు. ఆ సమయంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే నా రెండవ సంతకం ప్రమాణ స్వీకారం అయిన వెంటనే ల్యాండ్ టైటిల్ యాక్టుని రద్దుచేసి ప్రజలను కాపాడుతానని ఆరోజు చంద్రబాబు ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల విజయంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. న్యాయవ్యవస్థ యొక్క గౌరవాన్ని పెంచి భూ హక్కుదారుల ఇతర ఆస్తుల యజమానుల హక్కుదారులకు రక్షణ కల్పించేందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆళ్లగడ్డ శాసనసభ్యులు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులుయస్ రమణయ్య ప్రధాన కార్యదర్శి శివప్రసాద రావు, న్యాయవాదులు పివి రమణంబి శివ పి. సుబ్బరామి రెడ్డి, జి. మధు, మురళి బాబు, ఖాజా హుస్సేన్, సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, నరసయ్య, రఘురామి రెడ్డి, సుదర్శన్, వెంకటయ్య, గణేష్, గాజుల చందన, శ్రావణి, లత, సువర్ణ, నాగమణి, షర్ఫుద్దీన్, శ్రీనివాసులు, ఓబులేసు, దానిషీర్, కంబగిరి రాముడు నరసింహారెడ్డి, విజయ్, గూర్రెడ్డి, తిరుపాల రెడ్డి, మల్లి భర్చునిరీక్ష, రమణ, చాణక్య, గురుగిస్త్రార జాగర్ రొట్టి, కిట్టు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీల మేరకు ఐదు ఫైళ్లపై తొలి సంతకాలు చేసిన చంద్రబాబుకు కృతజ్ఞతలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 14:
"మెగా డీఎస్సీ పైనే నా తొలి సంతకం" అన్నట్లుగానే, ఉపాధ్యాయ ఉద్యోగాలను నిరుద్యోగ యువతకిచ్చేందుకు, 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేసే మొట్టమొదటి ఫైలుపై, తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు నిరుద్యోగ యువత తరపున ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కేసన శంకరరావు ఒక ప్రకటనలో కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఎన్నికల వాగ్దానాల మేరకు మరో నాలుగు ముఖ్య ఫైళ్లపై లబ్ధిదారులు, సాధారణ ప్రజల ఆకాంక్షల మేరకు సంతకాలు చేయడాన్ని హర్షిస్తున్నామన్నారు. ముందుగా మాటిచ్చిన మేరకు భూ రిజిస్ట్రేషన్లలో సొంత భూహక్కుదారులకు ఎంతో నష్టదాయకమైన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్" రద్దు పై రెండో సంతకం చేయడంతో రైతులతో పాటు, అన్ని రకాల భూ యజమానులు ఆనందోత్సాహాలను వ్యక్తపరుస్తున్నారన్నారు. బాబు నాయకత్వంలోని నూతన మంత్రిమండలి బడుగుల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి సమర్థవంతంగా కృషి చేస్తుందన్న ఆశాభావాన్ని శ్రీ కేసన వ్యక్తపరిచారు.
వృద్ధులు,వితంతువులకు ప్రస్తుతమిస్తున్న మూడు వేల పెన్షన్ ను ఏప్రిల్ నుండి 4 వేలకు పెంచి, ప్రతి నెల



పెన్షనర్ల ఇంటి వద్దనే పంపిణీ చేస్తామన్న హామీ మేరకు, మూడవ ఫైల్ పై సంతకం చేయడం ముదావహమన్నారు. ఏప్రిల్ నుండి 1000 లెక్కన పెంచిన మూడు నెలలకు మూడు వేలు మరియు పెంచిన పెన్షన్ నాలుగు వేల తో కలిపి, రూ 7000లు, జూలై ఒకటవ తేదీన సామాజిక పెన్షనర్ల%శీ%దరూ అందుకోబోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. అలాగే రాష్ట్రంలోని యువజనులందరిలో ఏ రకమైన నైపుణ్యాలు ఉన్నాయో లెక్కించేందుకు చేపడుతున్న "యువత నైపుణ్య గణన" ఫైలు పై నాలుగో సంతకం చేయడం ద్వారా, యువతలో మరింత నైపుణ్యాభివృద్ధి జరిగి, మెరుగైన ఉద్యోగ ఉపాధిఅవకాశాలకు దోహదపడుతుందన్నారు. ఇంకా అసంఘటిత రంగంలో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు-నిమ్నకుల-శ్రామికవర్గ ప్రజలు, కూలీలు-కార్మికులందరి ఆకలి తీర్చేలా ఆహార భద్రత కల్పించేందుకు, కేవలం రూ 5 లకే కడుపునిండా భోజనం అందించేందుకు,గత టిడిపి ప్రభుత్వాలు అమలు చేసిన"అన్న క్యాంటీన్ల"ను తిరిగి ఏర్పాటు చేసే ఫైలు పైన ముఖ్యమంత్రిగా సచివాలయం లోని తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించి,చివరి 5వ సంతకం చేయడాన్ని ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. ఇకపై జవాబుదారీతనంతో కూడిన పారదర్శక సమర్థ పాలనను చూడబోతున్నామని, బాబు నాయకత్వంలోని మంత్రి మండలి తామిచ్చిన ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేసి, పేదరిక నిర్మూలనకు, రాష్ట్ర పురోభివృద్ధికి అంకిత భావంతో తప్పక కృషి చేస్తుందన్న ఆశాభావాన్ని శ్రీ శంకర రావు వ్యక్తం చేశారు.

# విప్లవ వీరుడు సామ్రాజవాదుల దడ పుట్టించిన చేగువేరా జయంతి

**-నేటి యువతకు విప్లవ వీరుడు చేగువేరా ఆదర్శం.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 14:
నంద్యాల డివైఎఫ్ఐ పట్టణ కమిటీ కార్యాలయంలో విప్లవ వీరుడు చేగువేరా జయంతి పురస్కరించుకుంటూ ఆయన చిత్రపటానికి నంద్యాల డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు సాయి నడిగడ్డ మా భాష పూలమాల వేయడం జరిగిందని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ ఉపాధ్యక్షుడు సాయి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి సాయి నాయకులు ప్రసాద్, బన్నీ, హరి, సాయి, జబిళ్ళ, పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డివైఎఫ్ఐపట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ చేగువేరా ఆనాటి యుక్తవయసులో ఒక



వైద్యుడు గా ఉంటూ లాటిన్ అమెరికా దేశంలో పర్యటించి అక్కడున్న పేదరికాన్ని చూసి పరివర్తనం చెంది పేదరికానికి ప్రధాన కారణం పెట్టుబడిదారులు భూస్వామి దారులు బడా పెట్టుబడిదారులే పేదరికానికి ప్రధాన కారణమని తెలుసుకొని పరివర్తనం చెంది పెట్టుబడిదారుల పై తిరుగుబాటు చేసి అక్కడ ఉన్న ప్రజలకు యువతకు ఆదర్శప్రాయుడైన అని అన్నారు అలాంటి ఆదర్శప్రాయుడైన గొప్ప విప్లవ కెరటాన్ని పెట్టుబడిదారుల చేతుల్లో తుపాకీ తూటాలకు నేలకొరిగాడు అని అన్నారు ఆయన ఇంకా బ్రతికి ఉంటే ప్రజలలో చైతన్యం నింపి ఎక్కడ తిరుగుబాటు చేస్తారని తెలుసుకొని జరిగిందని అన్నారు చేగువేరా చనిపోయిన నేటి యువతలో బ్రతికే ఉంటారని అన్నారు చేగువేరా పేరు వినిపిస్తే చాలు యువత నర నరాల్లో చైతన్యం ప్రవహిస్తుంది చేగువేరా పాఠాలు తిరుగుబాటు కి చెదరని చే ఆ మాట వింటే చాలు పెట్టుబడిదారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి అన్నారు చేగువేరా నేడు ఉన్న యువతలో టీ షర్ట్స్ పైన,కర్చీఫ్స్ పైన,బైకుల పైన,యువత గుండేల మీద ఆయన చిత్ర పటాన్ని ముద్రించుకుంటున్నారంటే ఆయన చేసీన త్యాగం,తిరుగుబాటు అందుకు నిదర్శమని అన్నారు.నేటీ పోరాటాలకు ఆయన ఛాయచిత్రం నిదర్శమని అన్నారు.

# ఆర్యవైశ్యులు కు గ్రైండర్లు,పిండి మిషన్లు పంపిణీ.

**-2 లక్షలు విలువచేసే వస్తువులు పంపిణీ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్14:
నంద్యాల పట్టణం లో ఆర్యవైశ్యుల జీవనాధారం కోసం 2 లక్షలు విలువ చేసే గ్రైండర్లు,పిండి మిషన్లు పంపించేశారు.శ్రీ వాసవి భవనంలో భవనాసి ట్రస్ట్ నిర్వాహకులు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బావణాసి మహేష్,నంద్యాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బవనాసి వాసు, దియ్యాల మధుసూదన రావు,మారుతి మెడికల్ అధినేత రెంటాల మారుతీ కుమార్ ,మరికొందరి సహకారంతో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వశక్తితో జీవనాధారం కోసం ఆర్యవైశ్యులు లో కొందరికి ఇవ్వడం జరిగిందని అన్నారు.ఆర్యవైశ్యులు అంటేనే సేవకు ప్రతిరూపం అన్నారు.భవిష్యత్తులో మరిన్ని సేవా





కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం సహకరించినవారికి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బైసాని రామశేశు, అడ్డగాల్ల మధుసూధన్ రావు,మిరియాల రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మానవ రక్త సమూహాలను కనుగొన్న శాస్త్రవేత్త శ్రీ కార్ల్ ల్యాండ్‌స్టైనర్ సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**

ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 14:
శాస్త్రవేత్త శ్రీకార్ల్ ల్యాండ్‌స్టైనర్ జయంతి సందర్భంగా డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మానవ రక్త సమూహాలను కనుగొన్న శాస్త్రవేత్త శ్రీ కార్ల్ ల్యాండ్‌స్టైనర్ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులనుసమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.



# నీట్ పరీక్షా ఫలితాల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలి.

**-ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అకుమల్ల శ్రీధర్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 14:
నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలని నంద్యాల పట్టణంలో ఆర్ ఎస్ యు నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ 2024 విద్యా సంవత్సరంలో మెడికల్ విద్యను అభ్యసించడానికి జాతీయస్థాయిలో నిర్వహించినటువంటి నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 4వ తేదీన ఈ పరీక్ష ఫలితాలలో 67 మంది విద్యార్థులకి 720 కి 720 మార్కులు వచ్చి జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్ రావడం దీనిలో ఏడుగురు విద్యార్థులు ఒకే సెంటర్లో ఉండడం అనేక అనుమానాలు ఉన్నాయి. జూన్ 14 విడుదల కావలసిన నీట్ పరీక్షా ఫలితాలని జూన్ 4న దేశవ్యాప్తంగా ఎన్నికలు ఫలితాల్లో భాగంగా హడావుడిలో ఉంటే అదే రోజు విడుదల చేయడం అనుమానాలకు గురిచేస్తుంది.దీనిపైన ఇప్పటికే దేశవ్యాప్తంగా నీట్ రాసినటువంటి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే నీట్ పరీక్షాలను నిర్వహించినటువంటి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పై సమగ్ర విచారణను సిట్టింగ్ జడ్జితో జరిపించాలని 24 లక్షల మంది మెడికల్ విద్యార్థుల భవిష్యత్తులను కాపాడాలని, మెడికల్ విద్యతో వ్యాపారాన్ని ఆపి జాతీయస్థాయిలో నీట్ పరీక్షలు రద్దు చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ గా మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో నగర విద్యార్థులుఆర్ ఎస్ యు నాయకుడు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల 20 నుంచి మాన్యం కౌలుకు వేలాలు.

ఆంధ్ర ప్రగతిశిరివెళ్ళ జూన్ 14: ఈనెల 20వ తేదీ నుంచి వివిధ ఆలయాల మాన్యం కౌలుకు బహిరంగ వేలం పాటలును నిర్వహిస్తున్నట్లు కోటపాడు గ్రూప్ ఆలయాల ఈవో వేణునాధ రెడ్డి తెలిపారు. 20వ తేదీన శిరివెళ్లలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయం భూములు, 21న బోయలకుంట్ల లోని శ్రీ రామేశ్వర స్వామి, వీరభద్ర శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయాల భూములు, 23న కోటపాడు లోని శ్రీ వీరభద్ర చెన్నకేశవ స్వామి ఆలయాల మాన్యం కౌలు బహిరంగ వేలంపాటలను జరుగుతాయన్నారు. వేలంలో పాల్గొనేవారు రూ.5వేలు డిపాజిట్లు చెల్లించాలని, ఆలయాలకు బకాయిలు ఉన్నవారు పాటలకు అనర్హులని స్పష్టం చేశారు.




# చారిత్రాత్మక ఘట్టానికి మొదటి అడుగు వేసినందుకు థాంక్యూ సీఎం సార్.




ఆంధ్ర ప్రగతి ఎర్రగొండపాలెం జూన్ 14:
యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే నిరుద్యోగ డీఎస్సీ పై మొదటి సంతకం చేసి ఇచ్చిన మాట ప్రకారం 16,347 పోస్టులను భర్తీ చేసే మాట నిలబెట్టుకున్నామన్నారు. ఈ సందర్భంగా చరిత్రలోనే మొదటిసారి ఒకే రోజు ఐదు సంతకాలు మెగా డిఎస్సి, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్, పెన్షన్ రూ.4000 పెంపు, నైపుణ్య గణన పై చేసి చరిత్ర సృష్టించారన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండ నిరుద్యోగులకు, పింఛన్ దారులకు చరిత్రలో ఏ నాయకుడు చేయని విధంగా చంద్రబాబు చేసి చూపించారని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో చంద్రబాబు ముందుకెళతారని తెలిపారు. మీడియా సమావేశంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కేఆర్ సూర్యనారాయణ పోకడ

# నాడు అలా!!!... నేడు ఇలా..?

## ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల సర్వీసెస్ సంఘం ఇచ్చిన పత్రికా ప్రకటనను ఖండిస్తూ వివరణ ఇస్తున్నాం.

## :కార్యదర్శి అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు

**ఆంధ్ర ప్రగతి మార్కాపురం జూన్ 14:** వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగిగా పని చేస్తూ, సంఘ నాయకుడిగా చలామణి అవుతూ కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఆదాయంకు గండి కొడుతున్నాడనే అభియోగంతో శాఖాపరమైన నివేదిక ఆధారంగా ప్రభుత్వం కే.ఆర్ సూర్యనారాయణ పై సస్పెన్షన్ వేటు వేయడం జరిగినది మరియు అందుకు సహకరించిన ఇతర ఉద్యోగులు కార్యవర్గ సభ్యులు కూడా అప్పటి ప్రభుత్వం సస్పెన్షన్ చేయడం మరియు వారు జైలు పాలు కావడం కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులందరికీ తెలిసిన విషయమే.కానీ సదరు నాయకుడు మాత్రం అజ్ఞాతంలోకి వెళ్లి ప్రభుత్వానికి దొరకకుండా,అరెస్ట్ కాకుండా సుమారు రోజుకు కోటి రూపాయలపైగా ఫీజు చెల్లించి తనవరకు మాత్రమే స్టే తెచ్చుకున్న సంగతి తెలిసిందే తనవెంట నడిచిన ఇతర ఉద్యోగుల సస్పెన్షన్ విషయం ఏ మాత్రం పట్టించుకోకుండా వదిలివేయడం జరిగింది. వాణిజ్య పన్నుల శాఖలోఉన్న ఉద్యోగ సంఘాలలో ఒక సంఘంగా ఉన్న ఏపీ సిటీ సర్వీసెస్ అసోసియేషన్ సంఘమునకు రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న కే ఆర్ సూర్యనారాయణకు ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక వనరులు ఏ విధంగా సమకూరాయో ఉద్యోగులందరికీ అధికారులందరికీ తెలిసిన విషయమే ఇది అవినీతి అక్రమ సంపాదన కాదంటారా.కే. ఆర్ సూర్యనారాయణ సంఘానికి ఓ.డి(ఆన్ డ్యూటీ) ఫెసిలిటీ లేకపోయినా ఇతర సంఘాలకు ఉన్న సౌకర్యాన్ని అక్రమంగా, చట్ట విరుద్ధంగా తాను పొందడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాయకులు, సామాన్య కార్యకర్తలు మరియు సంఘ నాయకులు ఎవరైనా నూతనంగా ఎన్నిక కాబడిన ముఖ్యమంత్రిని కలవడం పరిపాటి. కానీ కే.ఆర్ సూర్యనారాయణ అనే వ్యక్తి ప్రభుత్వం మారగానే నూతనంగా ఎన్నిక కాబడిన ముఖ్యమంత్రి తో ఫోటో దిగి ఆయన తనకు అనుకూలంగా ఉన్నారని, వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులపై ఫిర్యాదు చేశానని శాఖలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు.వేలాదిమంది కార్యకర్తలు ప్రజలు నేటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడుని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.




కేఆర్ సూర్యనారాయణ కూడా అందులో ఒకరు... ఆ ఫోటోను రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ చూపిస్తూ నేను కూడా ఉన్నాను నన్ను నాయకుడిగా గుర్తించండి అనే విపరీత ధోరణిలో ఉండడం హాస్యాస్పదం.. విడ్డూరం.. ఇందులో ప్రత్యేకత ఏమీ లేదు అని.... ఉద్యోగులందరూ గమనిస్తున్నారు.తన అక్రమాలను సమర్ధిస్తే ఒక విధంగా వ్యతిరేకిస్తే మరో విధంగా ఉన్నతాధికారులను బెదిరించడం కె ఆర్ సూర్యనారాయణ కి వెన్నతో పెట్టిన విద్య అని వాణిజ్య పన్నుల శాఖలో అందరికీ తెలిసినదే. మరొక సత్యదూరమైన విషయం ఏమిటంటే ప్రస్తుత ముఖ్యమంత్రి తన కేసు విషయమై ప్రముఖ న్యాయవాది లూత్ర కి చెప్పి వారి సహకారాన్ని అందించారని దుష్ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని నానా దుర్భాషలాడి విమర్శించిన వీడియోలు యూట్యూబ్లలో కోకొల్లలు గా ఉన్నాయి.

ఈ క్రమంలో అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ తన కార్య కలాపాలను కొనసాగిస్తున్నారు. గతంలో కూడా ఇలాగే ఉన్నతాధికారులను, చివరకు ప్రభుత్వం మీద కూడ గవర్నర్ కి ఫిర్యాదు చేసి తన బ్లాక్ మెయిల్ రాజకీయాన్ని ప్రదర్శించి అప్పటి ప్రభుత్వం నకు దొరికిపోయిన సంగతి పత్రికల ద్వారా మనందరికీ తెలిసిందే . నియంత్రపు పోకడలు, బ్లాక్మెయిల్ రాజకీయ పద్ధతులను అనుసరించి కే.ఆర్ సూర్య నారాయణ తీసుకున్న నిర్ణయాలకు చాలామంది ఉద్యోగులు సస్పెన్షన్లు, జైలు శిక్షలు, ఎంక్వైరీలతో ఇప్పటికి మానసికంగా క్షోభ అనుభవిస్తున్నారు. కేఆర్ సూర్యనారాయణ ఒంటెద్దు పోకడలు నియంతృత్వ ధోరణి తో అధికారుల మీద తీవ్రమైన ఆరోపణలు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఒకే స్థానంలో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న తన వారిని మాత్రమే రక్షించుకునే ప్రయత్నం లో భాగంగా ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకురావడం వీటన్నింటికీ సరైన పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం తీసుకున్న శాఖా పరమైన పునర్వ్యవస్థీకరనే ఈ 2.0 దానిలో భాగంగా బదిలీలలో సామాన్య ఉద్యోగులు కూడా తీవ్రంగా నష్టపోయారు. ఇది వాస్తవం కాదా. ఇపుడు కొత్త ప్రభుత్వం ఏర్పడి బదిలీలు సమీపిస్తున్న ఈ తరుణంలో కొత్త నాటకాలకు తెరతీయడం ద్వారా ఉద్యోగులను మరోసారి ఇబ్బందులకు గురి చేయడమే. 2019 సంవత్సరంలో సదరు వ్యక్తి "భజనతో కాదు బాధ్యత" తో అని అప్పటి ప్రభుత్వాన్ని మంచి చేసుకునే ప్రయత్నంలో అధికారులను విమర్శిస్తూ వాణిజ్య పన్నుల శాఖ యొక్క ఔనత్యాన్ని భ్రష్టు పట్టించారు. 2019 ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేశాడు ఆ ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తో సాన్నిహిత్యాన్ని నడిపి తన సంఘానికి ( ఏ పీ జి ఈ ఏ ) చట్ట విరుద్ధంగా గుర్తింపు తెచ్చుకొని ఓ డి సౌకర్యం పొందడం జరిగింది. అంతేకాకుండా 2023వ సంవత్సరంలో సూర్యనారాయణ మరియు సంఘ సభ్యుల అవినీతి అక్రమాలపై అప్పటి వైసిపి ప్రభుత్వంలోని ఒక కీలక మంత్రి విజయవాడలోని వర్తకుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతు వేధిస్తున్న వ్యవహారాన్ని స్వయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దాని పర్యవసానమే సస్పెన్షన్లకు దారితీసింది. నేటి 2024 ఎన్నికలలో వైసిపి పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం ఇప్పుడు తన వ్యక్తిగత స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మరియు తనపై ఉన్న అవినీతి కేసులన్నిటిని రద్దు చేయించుకోవడానికి తెలుగుదేశం పార్టీకి ప్రచారం చేశానని చెప్పుకుంటున్నాడు.వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులను తన దైన శైలిలో బ్లాక్ మెయిల్ తో ఇబ్బందులకు గురి చేసే నైజం ఉన్న ఉద్యోగ సంఘ నాయకుడు కె ఆర్ సూర్యనారాయణ ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు దూరంగా పెట్టాలని నూతన ప్రభుత్వం కూడా ఇతనిపై ఉన్న అన్ని కేసులను క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడమే కాకుండా ఇతని సంఘం యొక్క గుర్తింపును రద్దు చేయాలని ది సిటీ ఎన్జీవో అసోసియేషన్ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.ఉద్యోగులకు సంబంధించి ఏదైనా అభిప్రాయాలను ఒకరికొకరు గౌరవించుకునే సాంప్రదాయాన్ని పాటిస్తాం. రెండవ దశ సంస్కరణలో భాగంగా మన శాఖలో నష్టపోయిన ప్రతి ఉద్యోగిని తిరిగి వారి సొంత డివిజన్ కార్యాలయాలకు బదిలీ చేసే ప్రయత్నం ది సిటీ ఎన్జీవో సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని దానితోపాటు ఉద్యోగులకు జరిగిన నష్టాలు అన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన పరిష్కారం చేస్తుందని ఈ విషయంలో ఆందోళన చెందవద్దని ఉద్యోగులకు మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాం.

# మానవీయ విలువలు పెంచేవి

# భారతీయ ఇతిహాసాలు

**-ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు. -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**

ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల జూన్ 14: భారతీయ ఇతిహాసాలు ప్రతి వ్యక్తి యొక్క కర్తవ్యాన్ని గుర్తుచేసి, సన్మార్గంలో నడిపించుటకు, మన భారతీయ ఋషులు ఆచరించిన సన్మార్గంలో జీవించుటకు దోహదపడతాయని, భారతీయుడిగా జన్మించిన ప్రతి వ్యక్తి మన ఇతిహాసాలను తెలుసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి పిలుపునిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, బేతంచెర్ల



మండలం, ముసలాయ చెరువు గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా ధార్మిక సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారత ఇతిహాసాల గురించి తెలియజేశారు. ముగింపు సందర్భంగా గోమాతతో నగర సంకీర్తన, గోపూజ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. గత మూడు రోజులుగా భగవద్గీత ప్రచారకులు మద్దయ్య స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవకులు బి.సోమేశ్వర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు యాళ్ళూరి వెంకట కృష్ణారెడ్డి, , జె.సంజీవుడు, కె. సుబ్బారెడ్డి, కె.సుదర్శన రెడ్డి, యం.రమేశ్ రెడ్డి, సి.చిన్నయ్య, చల్లా చిన్నపుల్లయ్య, కె. సుబ్బరాయుడు ఈశ్వరయ్య, చల్లా పెద్ద యల్లయ్య, డి.లక్ష్మయ్య జె.సుబ్బరాయుడు, జె.రాంపుల్లయ్య, యం.వెంకటేశ్వర రెడ్డి, యం.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# "పోలీస్ వెల్ఫేర్ డే" నిర్వహించిన జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి.

**-పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత జిల్లా ఎస్పీ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 14: నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో నేడు జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, ప్రమోషన్ లు, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం




చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పారదర్శకతతో కోరుకున్నచోట ఖాళీల ఆధారంగా స్థానచలనం చేస్తానని, విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.

విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేసినారు. ఈ కార్యాక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎస్పీ సీసీ నాగరాజు, ఆర్ఎస్ఐ శ్రీనాథరావు గారు పాల్గొన్నారు.

# బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ వద్ద పీస్ కమిటీ మీటింగ్ నిర్వహణ.

**-బండి ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున.**

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు జూన్ 14: బక్రీద్ పండుగ సందర్భంగానంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు




నంద్యాల డి.ఎస్.పి ఎన్. రవీంద్రనాథ్ రెడ్డి మరియు నంద్యాల రురల్ సిఐ శివ కుమార్ రెడ్డి సూచనాలమేరకు బండి ఆత్మకూరు ఎస్ఐ కె.మల్లికార్జున బండి ఆత్మకూరు మండలంలోని పీస్ కమిటీ సభ్యులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బండిఆత్మకూరు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గోవధ చేయవద్దని ప్రభుత్వం గోవధను నిషేధించిందని, సోషల్ మీడియాలో మత ఘర్షణలను ప్రేరేపించే వార్త ఏమైనా వస్తే నమ్మొద్దని, మీటింగ్ నకు హాజరైన కమిటీ పెద్దలు మరియు సభ్యులకు సూచనలు ఇవ్వడమైనది. మీకు ఏదైనా సమస్య ఉంటే ముందుగానే పోలీసులను సంప్రదించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండిఆత్మకూరు ఎస్సై తో పాటు పీస్ కమిటీ పెద్దలు మరియు సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.?

# మళ్లీ మనమే అధికారంలోకి వస్తాం.!

*(మొదటి పేజి తరువాయి)*

ప్రతి ఇంట్లోకూడా మన ప్రభుత్వం చేసిన మంచి ఉందన్నారు జగన్. "ఎట్టి పరిస్థితుల్లో మనలో ధైర్యం సన్నగిల్లకూడదు.మనలో పోరాటపటిమ తగ్గకూడదు. నా వయసు చిన్నదే. నాలో సత్తువ ఇంకా తగ్గలేదు. 14 నెలలు పాదయాత్ర చేశాను. దేవుడుదయ వల్ల అన్నిరకాల పోరాటాలు చేసే శక్తి కూడా ఉంది. ప్రజలు మళ్లీ మనల్ని అధికారంలోకి తీసుకు వస్తారనే నమ్మకం, విశ్వాసం నాకు ఉన్నాయి" అని జగన్ వ్యాఖ్యానించారు."పార్లమెంటులో మనకు 11 మంది రాజ్యసభ సభ్యులు, 4గురు లోక్‌సభ సభ్యులు ఉన్నారు. మొత్తంగా 15 మంది ఎంపీలు మన పార్టీకి ఉన్నారు. టీడీపీకి 16 మంది ఉన్నారు. అందువల్ల మన పార్టీ కూడా చాలా బలమైనదే. మనల్ని ఎవ్వరూ ఏమీ చేయలేరు. మనం ధైర్యంగా ఉండి ప్రజల తరఫున పోరాటం చేయాలి. 2019-24 మధ్య ప్రభుత్వం ఎప్పుడు వచ్చిందో ఎప్పుడు మన పరిపాలనాకాలం ముగిసిందో తెలియదు. ఈసారికూడా అంతే. ఐదేళ్లు ఇట్టే గడిచిపోతాయి. పార్లమెంటులో వ్యవహరించేటప్పుడు ప్రజాహితమే ధ్యేయం కావాలి. రాష్ట్ర ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అంశాలవారీగానే మద్దతు ఉంటుంది. ఎవరికైనాగాని, అంశాలవారీగానే మద్దతు ఉంటుంది. పార్టీ విధివిధానాల ప్రకారం ఎంపీలు ముందుకు సాగాలి" అని జగన్ దిశానిర్దేశం చేశారు.రాజకీయంగా ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న పరిస్థితులు తాత్కాలికమని జగన్ అన్నారు. "మన పరిపాలనను, చంద్రబాబు పరిపాలనను ప్రజలు గమనిస్తూనే ఉంటారు. కచ్చితంగా మనం తిరిగి ప్రజల విశ్వాసాన్ని పొందగలుగుతామనే నమ్మకం, విశ్వాసం ఉన్నాయి. ఈలోగా మనం ధైర్యాన్ని కోల్పోకూడదు. లోక్‌సభలో పార్టీ నాయకుడిగా మిథున్ రెడ్డి వ్యవహరిస్తారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా వై.వి.సుబ్బారెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తారు. అందరికీ నేను అందుబాటులో ఉంటాను" అని జగన్ చెప్పారు.